టెక్సాస్ కమిషన్ ఆన్ ఎన్విరాన్మెంటల్ క్వాలిటీ

ఉదాహరణ ఎ

సవరించబడిన దరఖాస్తు రసీదు నోటీసు మరియు ఎయిర్ పర్మిట్

పొందాలనే ఉద్దేశ్యం (నోరి) రెన్యువల్

పర్మిట్ నెంబర్ 9260

దరఖాస్తు. మార్టిన్ మరియెట్టా మెటీరియల్స్ సౌత్‌వెస్ట్, ఎల్‌ఎల్‌సి, టెక్సాస్ కమిషన్ ఆన్ ఎన్విరాన్‌మెంటల్ క్వాలిటీ (TCEQ)కి ఎయిర్ క్వాలిటీ పర్మిట్ నంబర్ 9260 రెన్యువల్ కోసం అప్లై చేసుకుంది, ఇది 18495 నార్త్‌వెస్ట్ మిలిటరీ హైవే శాన్ ఆంటోనియో, బెక్సార్ కౌంటీ, టెక్సాస్ 78257 వద్ద ఉన్న రాక్ క్రషింగ్ ప్లాంట్ నిరయంతరాయంగా పనిచేయడానికి అధికారం ఇస్తుంది. ప్రత్యామ్నాయ భాషా నోటీసు. స్పానిష్‌లో ప్రత్యామ్నాయ భాషా నోటీసు ఇక్కడ అందుబాటులో ఉంది https://www.tceq.texas.gov/permitting/air/newsourcereview/airpermits-pendingpermit-apps. సైట్ లేదా ఫెసిలిటీ యొక్క సాధారణ లొకేషన్ యొక్క ఎలక్ట్రానిక్ మ్యాప్‌కు ఈ లింక్ ప్రజా సౌజన్యం కొరకు అందించబడింది అంతేకాని అప్లికేషన్ లేదా నోటీసులో భాగం కాదు. ఖచ్చితమైన లొకేషన్ కోసం, అప్లికేషన్‌ను చూడండి. https://gisweb.tceq.texas.gov/LocationMapper/?marker=-98.575046,29.604911&level=13. ప్రస్తుత ఫెసిలిటీ కింది వాయు కాలుష్య కారకాలను విడుదల చేయడానికి అనుమతి కలిగి ఉంది: 10 మైక్రాన్లు లేదా అంతకంటే తక్కువ మరియు 2.5 మైక్రాన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణ పదార్థంతో సహా కణ పదార్థం.

ఈ దరఖాస్తు సెప్టెంబర్ 8, 2025న టిసిఇక్యుకి సమర్పించబడింది. ఈ నోటీసు ప్రచురించబడిన మొదటి రోజు నుండి అప్లికేషన్ టిసిఇక్యు కేంద్ర కార్యాలయం, టిసిఇక్యు శాన్ ఆంటోనియో ప్రాంతీయ కార్యాలయం మరియు ఇగో బ్రాంచ్ లైబ్రరీ, 13330 కైల్ సీల్ పార్క్‌వే, శాన్ ఆంటోనియో, బెక్సార్ కౌంటీ, టెక్సాస్‌లో చూడడానికి మరియు కాపీ చేయడానికి అందుబాటులో ఉంటుంది. ఈ స్థలం యొక్క సమ్మతి ఫైల్, ఏదైనా ఉంటే, టిసిఇక్యు యొక్క శాన్ ఆంటోనియో ప్రాంతీయ కార్యాలయంలో ప్రజల సమీక్ష కోసం అందుబాటులో ఉంటుంది. ఏదైనా తాజా సమాచారంతో సహా దరఖాస్తు, ఈ క్రింది వెబ్‌పేజీలో ఎలక్ట్రానిక్‌గా

అందుబాటులో ఉంటుంది: https://www.tceq.texas.gov/permitting/air/airpermit-applications-notices

దరఖాస్తు పరిపాలనాపరంగా పూర్తయిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిర్ధారించి దరఖాస్తు యొక్క సాంకేతిక సమీక్షను నిర్వహిస్తారు. ఈ అనుమతి పునరుద్ధరణ వలన అనుమతించదగిన ఉద్గారాలు పెరగవని మరియు గతంలో విడుదల కాని వాయు కాలుష్య కారకం ఉద్గారానికి దారితీయదని దరఖాస్తులోని సమాచారం సూచిస్తుంది. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే, టిసిఇక్యు తదుపరి ప్రజాభిప్రాయాన్ని కోరకుండా లేదా వివాదాస్పద కేసు విచారణకు అవకాశం కల్పించకుండానే ఈ దరఖాస్తుపై చర్య తీసుకోవచ్చు.

**ప్రజాభిప్రాయం.** మీరు క్రింద ఇవ్వబడిన చిరునామాలో చీఫ్ క్లర్క్ కార్యాలయానికి ప్రజాభిప్రాయాలను అందజేయవచ్చు. దరఖాస్తుపై తుది నిర్ణయం తీసుకోవడంలో టిసిఇక్యు అన్ని ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటుంది మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆ ప్రజాభిప్రాయాలకు జవాబును తయారు చేస్తారు. ఆస్తి విలువలు, శబ్దం, ట్రాఫిక్ సేఫ్టీ మరియు జోనింగ్ వంటి సమస్యలు పర్మిట్ ప్రక్రియలో పరిష్కరించడానికి టిసిఇక్యు యొక్క అధికార పరిధికి వెలుపల ఉన్నాయి.

అభ్యంతరాల కేసు విచారణకు అవకాశం. మీరు ఆ ప్రాంత వాయు కాలుష్య కారకాల ఉద్గారాల వల్ల ప్రభావితమయ్యే వ్యక్తి అయితే మీరు వివాదాస్పద కేసు విచారణను అభ్యర్థించవచ్చు. వివాదాస్పద కేసు విచారణను అభ్యర్థిస్తున్నట్లయితే, మీరు ఈ క్రింది వాటిని సమర్పించాలి: (1) మీ పేరు (లేదా ఒక గ్రూప్ లేదా సంఘానికి, అధికారిక ప్రతినిధి), మెయిలింగ్ అడ్రస్, డే టైం ఫోన్ నంబర్; (2) దరఖాస్తుదారుడి పేరు మరియు పర్మిట్ నంబర్; (3) "[నేను/మేము] వివాదాస్పద కేసు విచారణను అభ్యర్థిస్తున్నాము" అనే స్టేట్మెంట్; (4) పరిశ్రమ నుండి దరఖాస్తు మరియు వాయు ఉద్గారాల వల్ల మీరు ఎలా ప్రతికూలంగా ప్రభావితమవుతారనే దాని గురించి నిర్దిష్ట వివరణతో పాటు సాధారణ ప్రజలు ఆ పరిశ్రమ నుండి సాధారణంగా ఎలా ప్రతికూలంగా ప్రభావితం అవుతారు అనేది కాకుండా; (5) పరిశ్రమ నుండి మీ ప్రాంతం యొక్క స్థానం మరియు దూరం; (6) పరిశ్రమ ద్వారా ప్రభావితమయ్యే మీ ఆస్తిని ఎలా ఉపయోగిస్తారనే దాని గురించి వివరణ; మరియు (7) నిర్ణీత వ్యవధిలో మీరు సమర్పించే అన్ని వివాదాస్పద వాస్తవ సమస్యల జాబితా. ఒక గ్రూప్ లేదా సంఘం అభ్యర్థన చేస్తే, విచారణను అభ్యర్థించడానికి సిద్ధపడి ఉన్న ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులను పేరు మరియు భౌతిక చిరునామా ద్వారా గుర్తించాలి. గ్రూప్ లేదా సంఘం రక్షించడానికి ప్రయత్నిస్తున్న ఆసక్తులను కూడా గుర్తించాలి. మీరు దరఖాస్తు/అనుమతికి మీ ప్రతిపాదిత సర్దుబాట్లను కూడా సమర్పించవచ్చు, ఇది మీ ఆందోళనలను తీర్చగలదు.

వివాదాస్పద కేసు విచారణ కోసం అభ్యర్థనను సమర్పించడానికి చివరి తేదీ వార్తాపత్రికలో ప్రకటన ప్రచురించబడిన 15 రోజుల తర్వాత ఉంటుంది. అభ్యర్థన సకాలంలో అందజేయబడితే, వివాదాస్పద కేసు విచారణను అభ్యర్థించడానికి గడువు వ్యాఖ్యలకు ప్రతిస్పందనను మెయిల్ చేసిన తర్వాత 30 రోజుల వరకు పొడిగించబడుతుంది.

వివాదాస్పద కేసు విచారణ కోసం ఏవైనా అభ్యర్థనలు సకాలంలో దాఖలు చేయబడితే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆ దరఖాస్తును మరియు వివాదాస్పద కేసు విచారణ కోసం ఏవైనా అభ్యర్థనలను షెడ్యూల్ చేయబడిన కమిషన్ సమావేశంలో పరిశీలించడానికి కమిషనర్లకు పంపుతారు. దరఖాస్తును నేరుగా వివాదాస్పద కేసు విచారణకు సూచించకపోతే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అభిప్రాయాలకు ప్రతిస్పందనను కమిషన్ సమావేశం నోటిఫికేషన్‌తో పాటు అభిప్రాయాలను సమర్పించిన లేదా ఈ దరఖాస్తు కోసం మెయిలింగ్ జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికీ మెయిల్ చేస్తారు. అభ్యర్థించిన వ్యక్తి సకాలంలో అందజేసిన అభిప్రాయాలు మరియు తరువాత ఉపసంహరించుకోని సమస్యలపై వివాదాస్పద కేసు విచారణ కోసం అభ్యర్థనను మాత్రమే కమిషన్ మంజూరు చేయవచ్చు. విచారణ అనుమతించబడితే, విచారణ విషయం వివాదాస్పద వాస్తవ సమస్యలు లేదా నిర్ణీత వ్యవధిలో సమర్పించబడిన సంబంధిత మరియు భౌతిక గాలి నాణ్యత ఆందోళనలకు సంబంధించిన వాస్తవం మరియు చట్టం యొక్క మిశ్రమ ప్రశ్నలకు పరిమితం చేయబడుతుంది. ఆస్తి విలువలు, ధ్వని, ట్రాఫిక్ భద్రత మరియు జోనింగ్ వంటి సమస్యలు ఈ ప్రక్రియలో పరిష్కరించాల్సిన కమిషన్ అధికార పరిధికి వెలుపల ఉన్నాయి.

మెయిలింగ్ లిస్ట్. ప్రజాభిప్రాయాలను సమర్పించడంతో పాటు, కింది అడ్రస్‌లో ఉన్న చీఫ్ క్లర్క్ కార్యాలయానికి అభ్యర్థనను పంపడం ద్వారా మీరు ఈ దరఖాస్తు కోసం మెయిలింగ్ లిస్ట్‌లో ఉంచమని అడగవచ్చు. మెయిలింగ్ లిస్ట్‌లో ఉన్నవారు ఈ దరఖాస్తు కోసం చీఫ్ క్లర్క్ కార్యాలయం ద్వారా భవిష్యత్తులో పంపబడే పబ్లిక్ నోటీసుల కాపీలను (ఏమైనా ఉంటే) అందుకుంటారు.

**ఏజెన్సీ కాంటాక్ట్‌లు మరియు సమాచారం.** అన్ని ప్రజాభిప్రాయాలు మరియు అభ్యర్థనలను www14.tceq.texas.gov/epic/eComment/లో ఎలక్ట్రానిక్‌గా లేదా టెక్సాస్ కమిషన్ ఆన్ ఎన్విరాన్‌మెంటల్ క్వాలిటీ, ఆఫీస్ ఆఫ్ ది చీఫ్ క్లర్క్, ఎంసి-105, పి.ఓ. 13087, ఆస్టిన్, టెక్సాస్ 78711-3087 కు లిఖితపూర్వకంగా సమర్పించాలి. మీ పేరు, ఫోన్ నంబర్, ఇమెయిల్ అడ్రస్ మరియు భౌతిక చిరునామాతో సహా మీరు అందించే ఏదైనా సంప్రదింపు సమాచారం ఏజెన్సీ యొక్క పబ్లిక్ రికార్డ్‌లో భాగమవుతుందని దయచేసి గుర్తుంచుకోండి. అనుమతి ప్రక్రియ గురించి మరింత సమాచారం కోసం, దయచేసి టిసిఇక్యు పబ్లిక్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్, టోల్ ఫ్రీ, 1-800-687-4040 కు కాల్ చేయండి లేదా

www.tceq.texas.gov/goto/pep వారి వెబ్‌సైట్‌ను చూడండి. మీకు స్పానిష్ భాషలో సమాచారం కావాలంటే, మీరు 1-800-687-4040 కు కాల్ చేయవచ్చు. మీరు www.tceq.texas.gov/goto/participation లో పబ్లిక్ భాగస్వామ్య అవకాశాల కొరకు మా వెబ్‌సైట్‌ను కూడా చూడవచ్చు.

మరిన్ని వివరాలకు మార్టిన్ మారియెట్టా మెటీరియల్స్ సౌత్‌వెస్ట్, ఎల్ఎల్‌సి, 1503 ఎల్‌బిజె ఫ్రీవే సూట్ 400, డల్లాస్, టెక్సాస్ 75234-6007 లో లేదా (210) 208-4269 నంబర్‌లో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీమతి జెస్సికా ఎ బేట్‌మన్‌కు కాల్ చేయడం ద్వారా కూడా పొందవచ్చు.

సవరించిన నోటీసు జారీ తేదీ అక్టోబర్ 3, 2025